క్లుప్తంగా

ఆలయంలో పూజలు



పూజల్లో పాల్గొన్న భక్తులు

మంచిర్యాలఅర్బన్: తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా శుక్రవారం స్థానిక విశ్వనాథ ఆలయంలో అలంకరణ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ ఈవో ముక్తారవి, అర్చకులు పాల్గొన్నారు.

రక్తదానానికి ముందుకు రావాలి



సర్టిఫికెట్లు ప్రదానం చేస్తున్న జీఎం సంజీవరెడ్డి

శ్రీరాంపూర్: ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం కోసం రక్తదానం చేయడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని శ్రీరాంపూర్ జీఎం బి.సంజీవరెడ్డి తెలిపారు. శుక్రవారం ఆర్కే 8 డిస్పెన్సరీలో శ్రీరాంపూర్ వీటీసీలో శిక్షణ పొందుతున్న యువ కార్మికులు రక్తదానం చేశారు. జీఎం ముఖ్య అతిథిగా హాజరై రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. వీటీసీ తరఫున ఇప్పటి వరకు 17 రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి 690 యూనిట్ల రక్తాన్ని రెడ్‌క్రాస్ అందించామన్నారు. వీటీసీ మేనేజర్ రామారావు, గుర్తింపు సంఘం ఉపాధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, డెప్యూటీ సీఎంవో రమేశ్‌బాబు, హెల్త్ ఆఫీసర్ లోకనాథ్‌రెడ్డి, బ్లడ్‌బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

నిరుపేద యువతి పెళ్లికి ఆర్థికసాయం



ఆర్థికసాయం అందిస్తున్న వెల్ఫేర్ సొసైటీ సభ్యులు

నెన్నెల: మండలంలోని జంగాల్‌పేట గ్రామానికి చెందిన ఇప్ప లచ్చయ్య–వెంకటమ్మ దంపతుల కుమార్తె గంగ వివాహం ఈనెల 8న జరగనుంది. లచ్చయ్య కుటుంబం చేతిలో చిల్లిగవ్వ లేక దాతల సాయం కోసం ఎదురు చూస్తున్నారు. విషయం తెలుసుకున్న ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు పెళ్లికి అయ్యే భోజనాలతోపాటు కొంత నగదును శుక్రవారం బాధిత కుటుంబానికి అందజేశారు. ప్రజావెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకుడు షేక్ హాజిమొద్దీన్, సభ్యులు ప్రభుదేవ, జావెద్, భాష, గోపాల్, రాజేశ్వరి, నాగేష్ పాల్గొన్నారు.

భీరన్న దేవుని కల్యాణం



ఒగ్గు డోలు కళాకారుల విన్యాసాలు

మందమర్రిరూరల్: నార్లాపూర్‌లో శుక్రవారం భీరన్న దేవుని కల్యాణోత్సవం ప్రారంభమైంది. గొల్లకుర్మ కుల సంఘం ఆధ్వర్యంలో వారం రోజులపాటు నిర్వహించే ఈ కల్యాణోత్సవానికి గొల్లకుర్మలు హాజరయ్యారు. ఒగ్గు డోలు, డప్పుల వాయిద్యాల నడుమ విన్యాసాలు చేశారు.

'పది' టాపర్లకు అభినందనలు

దండేపల్లి: తెలంగాణ ఆవిర్భావ వేడుకలు పురస్కరించుకుని మండలంలోని వెల్గనూర్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో టాపర్లుగా నిలిచిన సామల మౌనిక, అక్కల హర్షితను శుక్రవారం అభినందించారు. పాఠశాల హెచ్ఎం గాయత్రి, సర్పంచ్ శంకరయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

అటెన్షన్ ప్లీజ్

రోడ్డుకు మరమ్మతు చేపట్టండి



చెన్నూర్‌రూరల్: మండలంలోని అక్కెపల్లి నుంచి చింతలపల్లి వెళ్లేదారిలో రోడ్డు గుంతలమయంగా మారింది. ఇటీవల కురిసిన వర్షానికి గుంతల్లో వర్షపు నీరు నిలిచింది. దీంతో ద్విచక్రవాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు పట్టించుకోవాలని కోరుతున్నారు. – అధికారి: భరత్, ఆర్అండ్‌బీ ఏఈ, సెల్: 94408 19099



మంచిర్యాలటౌన్: జెండా ఆవిష్కరిస్తున్న డీసీసీ అధ్యక్షురాలు సురేఖ



హాజీపూర్ ఎంపీపీ కార్యాలయం వద్ద..



చెన్నూర్ మున్సిపాలిటీలో..



బెల్లంపల్లి ఎంపీడీవో కార్యాలయం వద్ద..



మంచిర్యాలఅర్బన్:జెండాకు వందనం చేస్తున్న గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ ప్రవీణ్‌కుమార్

దశాబ్ది సంబురాలు

తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవ సంబురాలు శుక్రవారం అంబరాన్నంటాయి. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, గ్రామ పంచాయతీల వద్ద ప్రజాప్రతినిధులు, అధికారులు జాతీయ జెండాలు ఎగురవేశారు. జాతీయ గీతాలు ఆలపించారు. జిల్లాకేంద్రంలోని జెడ్పీ కార్యాలయంలో జెడ్పీ చైర్‌పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి, బెల్లంపల్లి ఏఎంసీ ఏరియాలోని క్యాంపు కార్యాలయం వద్ద ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, నస్పూర్‌లోని షిర్కే తెలంగాణ తల్లి విగ్రహం చౌరస్తా వద్ద, మంచిర్యాలలోని హమాలీవాడలో ఎమ్మెల్యే దివాకర్‌రావు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. బెల్లంపల్లిలోని పాత బస్టాండ్ వద్ద తెలంగాణ తల్లి విగ్రహానికి ఎమ్మెల్యే చిన్నయ్య, ప్రజాప్రతినిధులు పూలమాల వేశారు. రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో నాయకులు పాల్గొన్నారు. - సాక్షి నెట్‌వర్క్



మంచిర్యాలలోని హమాలీవాడలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే దివాకర్‌రావు



నస్పూర్‌లో ఎమ్మెల్యే దివాకర్‌రావు



బెల్లంపల్లిలో.. ఎమ్మెల్యే చిన్నయ్య



జెండా ఆవిష్కరిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ భాగ్యలక్ష్మి



మంచిర్యాల మున్సిపల్ కార్యాలయం వద్ద..



మంచిర్యాల డీసీపీ కార్యాలయం వద్ద..



మందమర్రి ఎంపీడీవో కార్యాలయం వద్ద..



చెన్నూర్ ఎంపీడీవో కార్యాలయం వద్ద..



జైపూర్ మండల పరిషత్ కార్యాలయం వద్ద



వేమనపల్లి: జెండావిష్కరిస్తున్న ఎంపీపీ స్వర్ణలత



దండేపల్లిలో ఎంపీపీ శ్రీనివాస్, తదితరులు



సీపీఐ జిల్లా కార్యాలయంలో..



లక్సెట్టిపేటలో..



జన్నారంలో..



మంచిర్యాలఅర్బన్: డీఐఈవో కార్యాలయం వద్ద



భీమారం పోలీస్‌స్టేషన్‌లో..



కాసిపేటలో..



కన్నెపల్లి తహసీల్దార్ కార్యాలయం వద్ద..



తాండూర్‌లో..



మంచిర్యాలటౌన్: బీజేపీ ఆఫీస్ వద్ద..



నెన్నెలలో..



మంచిర్యాలక్రైం: జిల్లా ఎక్సైజ్ కార్యాలయం వద్ద..

గనులపై ఆవిర్భావ వేడుకలు



ఆర్కే 5 గనిపై బతుకమ్మ ఆడుతున్న ఉద్యోగినులు



కాసిపేట గనిపై కేక్ కట్ చేస్తున్న అధికారులు



కేక్ కట్ చేస్తున్న ఏరియా జీఎం మోహన్‌రెడ్డి

శ్రీరాంపూర్: సింగరేణి గనులు డిపార్ట్‌మెంట్లపై తెలంగాణ ఆవిర్భావ సంబురాల ఘనంగా జరిగాయి. ఆర్కే 5 గనిపై జరిగిన సంబరాల్లో ఏజెంట్ ఏవి రెడ్డి పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించారు. అమరులకు నివాళులర్పించారు. మహిళా ఉద్యోగులు ఉత్సాహంగా బతుకమ్మ ఆడుతూపాటలు పాడారు. గని గేటు వద్ద నుంచి డీజే సౌండ్స్‌తో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏజెంట్‌తో పాటు గని మేనేజర్ అబ్దుల్ ఖాదర్ ఉద్యోగులతో కలిసి డీజే పాటలకు స్టెప్పులేశారు.గని రక్షణ అధికారి శివయ్య, గుర్తింపు సంఘం టీబీజీకేఎస్ ఫిట్ సెక్రెటరీ మహేందర్ రెడ్డి, నాయకుడు నెల్కి మల్లేశ్ ఉన్నారు. ఆర్కే 7 గని, ఆర్కేన్యూటెక్ గని, ఎస్ఆర్‌పీ 3, 3ఏ గని, ఓపెన్‌కాస్ట్ గని పై జాతీయ జెండాలను ఎగురవేశారు. కేక్ కట్ చేసి జయశంకర్ సార్ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. గ్రూప్ ఏజెంట్ మాలోతు రాముడు, గని మేనేజర్ సాయి ప్రసాద్, ఏజెంట్ రాముడు, మేనేజర్ స్వామి రాజు, టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, శ్రీరాంపూర్ ఓపెన్ ప్రాజెక్టు అధికారి పురుషోత్తం రెడ్డి పాల్గొన్నారు.

కాసిపేట: మందమర్రి ఏరియా కాసిపేట, కాసిపేట–2 గనులపై కేక్‌లు కట్ చేసి ఆటపాటలు, నృత్యాల చేశారు. తెలంగాణ తల్లి, అంబేద్కర్, ప్రొఫెసర్ జయశంకర్ అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాసిపేట–2 గనిపై ఉత్పత్తి సాధించిన ఎస్‌డీఎల్ ఆపరేటర్లకు బహుమతులు అందించి మొదటిసారిగా గనిలో గత నెల వందశాతం ఉత్పత్తి సాధించడం అభినందనీయమని ఏజెంట్ కొనియాడారు. కాసిపేట–2 గనిపై ఏజెంట్ కుర్మ రాజేందర్, మేనేజర్ లక్ష్మీనారాయణ, కాసిపేట గనిపై మేనేజర్ అల్లావుద్దీన్ పాల్గొన్నారు.

బెల్లంపల్లి: శాంతిఖని గనిపై ఏజెంట్ విజయప్రసాద్ జాతీయ పతాకావిష్కరణ చేశారు. కార్మికులకు, సిబ్బందికి లడ్డూలు పంపిణీ చేశారు. సింగరేణి ఏరియా ఆసుపత్రి వద్ద టీబీజీకేఎస్ ఫిట్ సెక్రెటరీ అనుముల సత్యనారాయణ త్రివర్ణపతాకాన్ని ఎగురవేశారు. గని మేనేజర్ సంజయ్‌కుమార్ సిన్హా, సేఫ్టీ అధికారి రాజు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మందమర్రిరూరల్: ఏరియాలోని జీఎం ఆఫీస్ ఆవరణలో ఏరియా జీఎం మోహన్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఏఐటీయూసీ మందమర్రి బ్రాంచి కార్యదర్శి సత్యనారాయణ, ఎస్వో టూ జీఎం రాజేశ్వరరెడ్డి, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్ పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనలోనే సమగ్ర అభివృద్ధి



నెన్నెల: తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేస్తున్న బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య



ఆస్నాదలో రైతులను ఆహ్వానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నెన్నెల: సీఎం కేసీఆర్ పాలనలోనే సమగ్ర అభివృద్ధి సాధ్యమైందని బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు. మండలంలోని చిత్తాపూర్‌లో శుక్రవారం తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అన్ని రంగాల్లో దేశానికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి ప్రజలను భాగస్వాములుగా చేస్తూ కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. రైతు వేదికల్లో రైతు దినోత్సవం సందర్భంగా ఎడ్లబండ్లు, ట్రాక్టర్లతో ప్రదర్శనలు నిర్వహించాలని సూచించారు. రాష్ట్రంపై ఉన్న అభిమానం, గౌరవంతో తెలంగాణతల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేసిన సర్పంచ్ బత్తిని పద్మను అభినందించారు. కార్యక్రమంలో ఎంపీపీ రమాదేవి, జెడ్పీటీసీ శ్యామల, పీఏసీఎస్ చైర్మన్ మేకల మల్లేశ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సాగర్‌గౌడ్, రైతు సమితి మండల అధ్యక్షుడు అశోక్‌గౌడ్, నాయకులు బత్తిని వెంకటేశ్, ప్రతాప్‌రెడ్డి, రాంచందర్ పాల్గొన్నారు.

భీమిని: రైతు వేదికల వద్ద శనివారం నిర్వహించే రైతు దినోత్సవ కార్యక్రమానికి విజయవంతం చేయాలని వ్యవసాయాధికారులు విజయ్‌కుమార్, శ్రీకాంత్ కోరారు. భీమిని, కన్నెపల్లి మండలాల్లోని కేస్లాపూర్, భీమిని, రాంపూర్, మెట్‌పల్లి, కన్నెపల్లి, జన్కాపూర్ రైతు వేదికల వద్ద ఈ కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు. రైతులు అధిక సంఖ్యలో హాజరుకావాలన్నారు.

చెన్నూర్‌రూరల్: రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆస్నాదలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికి వెళ్లి రైతులను ఆహ్వానించారు.

వేమనపల్లి: నీల్వాయి, వేమనపల్లి రైతు వేదికల్లో శనివారం నిర్వహించే రైతు దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ స్వర్ణలత కోరారు. శుక్రవారం ఆమె అధ్యక్షతన సన్నాహక సమావేశంలో మాట్లాడారు. వైస్ ఎంపీపీ గణపతి, పీఏసీఎస్ చైర్మన్ కిషన్‌రావు, ఎంపీడీవో లక్ష్మయ్య, ఎంపీవో బాపురావు, ఏఈవోలు రుక్సార్‌సుల్తానా, సంతోష్, సర్పంచులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

తాండూర్: రైతు దినోత్సవానికి రైతులు అధికసంఖ్యలో పాల్గొనాలని ఎంపీపీ ప్రణయ్‌కుమార్ కోరారు. శుక్రవారం కిష్టంపేట రైతు వేదిక వద్ద సన్నాహక సమావేశంలో మాట్లాడారు. జెడ్పీటీసీ బానయ్య, పీఏసీఎస్ చైర్మన్ దత్తుమూర్తి, తహసీల్దార్ కవిత, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

చెన్నూర్‌రూరల్: అంగ్రాజ్‌పల్లి, ఆస్నాద, సోమనపల్లిలో రైతు వేదికల వద్ద ఏర్పాట్లను ఎంపీడీవో టి.శ్రీనివాస్ పరిశీలించారు. సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎంపీవో అజ్మత్ అలీ ఉన్నారు.

సోనియాగాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం



చెన్నూర్‌లో క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకుడు బోడ జనార్దన్

మంచిర్యాలరూరల్(హాజీపూర్)/దండేపల్లి/జన్నారం/కాసిపేట/తాండూర్/చెన్నూర్: సోనియాగాంధీ దయతోనే రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైందని కాంగ్రెస్ నాయకులు, వక్తలు పేర్కొన్నారు. తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది వేడుకలు పురస్కరించుకొని హాజీపూర్, దండేపల్లి, జన్నారం, కాసిపేట, చెన్నూర్, తాండూర్‌లో ఆమె చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు బోడ జనార్దన్, మండలాల అధ్యక్షులు తోట రవి, వేముల కృష్ణ, మండల మాజీ అధ్యక్షుడు తిరుపతి, ఎంపీటీసీలు పార్వతి మల్లేశ్, భీంరావు, మెరుగు శంకర్ పద్మ, బాలరాజ్, ఉప సర్పంచ్ రాకేశ్ పాల్గొన్నారు.